చిన్నారి అదృశ్యమా.. అపహరణనా..?

- రాజన్న ఆలయానికి మతిస్థిమితం లేని తల్లితో నాలుగేండ్ల పాప
- అమ్మాయి మిస్సింగ్.. నాలుగు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు
- మూడు బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన

అదృశ్యమైన బాలిక అద్విత

ఈవో కార్యాలయం ఎదుట లాస్య, కూతురు అద్వితతో కలిసి మరో మహిళ (సీసీ కెమెరా ఫుటేజ్ చిత్రం)

వేములవాడ, జనవరి 1: వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లో అద్విత అనే నాలుగేండ్ల చిన్నారి అదృశ్యం వెనుక అపహరణే ఉందని బంధువులు వాపోతున్నారు. ఆలయ పరిసరాల్లోని ఓ మహిళ మాటలు నమ్మి ఆరోగ్యం బాగవుతుందని తన అక్క, కోడలు కలిసి ఆలయానికి వచ్చారని, మాయ మాటలతో చిన్నారిని అపహరించారని మేన మామ గంగస్వామి చెబుతున్నాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతలపల్లికి చెందిన తన అక్క లాస్యకు వేములవాడ ఆలయ పరిసరాల్లో పరిచయమైన ఓ మహిళ 'మీ ఆరోగ్యం బాగుండాలంటే.. కుటుంబ పరిస్థితులు కూడా చక్కబడాలంటే.. ఇందుకు ధారణ చేసుకోవాలని' సూచించిందని, గత నెల డిసెంబర్ 15న పిలిపించిందని తెలిపారు. అయితే మానసిక పరిస్థితి సరిగా లేని తన సోదరి, నాలుగేండ్ల కూతురు అద్వితను పట్టుకొని ఆలయానికి చేరుకుందని వివరించాడు. 23న ఉదయం 6 గంటలకు ఈవో కార్యాలయం ఎదుట తన అక్క, ఆమె కూతురు అద్విత మరో మహిళతో ఉన్నట్లుగా సీసీ పుటేజీలో రికార్డై ఉందని, కానీ ఇక్కడి నుంచి ఎక్కడికి వెళ్లారనేఏది రికార్డు కాకపోవడం, కొన్ని కెమెరాల పనితీరు సరిగ్గా లేదన్నాడు. అయితే అక్క రాజన్న ఆలయానికి వచ్చిందని స్నేహితుడి ద్వారా తెలుసుకొని, గత నెల 28న ఆలయానికి రావడంతో అసలు విషయాలు వెలుగుచూశాయని గంగస్వామి తెలిపారు. అద్విత ఎక్కడ..? అని అడగడంతో తన సోదరి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నదని, ఈ క్రమంలోనే అదే రోజు పోలీసుకుల ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు. కాగా, ఆలయ పరిసరాల్లో సీసీ పుటేజీల పనితీరు బాగా లేకపోవడంతోనే పాప ఆచూకీ దొరకడం కష్టమవుతున్నట్లు తెలుస్తున్నదని వాపోయాడు.

మూడు బృందాలుగా గాలింపు

ఆలయ పరిసరాల్లో కనబడకుండా పోయిన అద్వితను గుర్తించేందుకు మూడు బృందాలుగా గాలిస్తున్నామని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ బుధవారం తెలిపారు. 23న ఆలయానికి చేరుకున్నారని, 28న ఫిర్యాదు అందించడంతో విచారణ మరింత కఠినంగా మారిందని చెప్పారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేసేందుకు సీఐ, ఇద్దరు ఎస్ఐలు, నలుగురు పోలీసులతో కలిసి మూడు బృందాలుగా గాలిస్తున్నామని చెప్పారు. చిన్నారి కిడ్నాప్ కాలేదని, తాము అదృశ్యమైనట్లుగానే భావించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

- పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల తనిఖీ
- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులపై తక్షణమే స్పందించాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చందుర్తి, జనవరి 1: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం చందుర్తి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులపై తక్షణమే స్పందించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, జీడీ ఎంట్రీ తదితర రికార్డులను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల్లో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితులపై తక్షణమే స్పందించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో రోజు ఎన్నిబ్లూ కోల్ట్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను ప్రతిరోజు తనిఖీ చేయాలన్నారు. 100 డయల్‌కు తక్షణమే స్పందిస్తూ సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు షీ టీమ్స్, సైబర్ క్రైం, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య ఉన్నారు.

చికిత్స పొందుతున్న నరేశ్

గొర్రెల కాపరిపై ఎలుగుబంటి దాడి

ఎల్లారెడ్డిపేట, జనవరి 1 : గుంటపల్లి చెరువుతండాకు చెందిన భూక్యా నరేశ్‌పై అనే గొర్రెల కాపరిపై ఎలుగుబంటి దాడి చేయగా, చేతికి గాయాలైన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. నరేశ్ గొర్రెలను మేత కోసం అడవికి తీసుకెళ్లగా పొదల్లోంచి ఆకస్మాత్తుగా వచ్చిన ఎలుగుబంటి నరేశ్‌పై దాడి చేయగా, చేతికి గాయాలయ్యాయి. గొడ్డలితో భయపడకుండా కొట్టేందుకు ప్రయత్నించగా ఎలుగుబంటి పారిపోయింది. బాధితుడిని చికిత్స కోసం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు.

సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్, జన్ సురక్షపై అవగాహన

ముస్తాబాద్, జనవరి 1 : మండలంలోని నామాపూర్‌లో ప్రభుత్వ ఆదేశానుసారం ఆర్థిక అక్షరాస్యత, జన సురక్ష కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్థిక అక్షరాస్యత కౌన్సెలర్ హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్, జన్ సురక్షతో పాటు ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ బ్యాంక్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సెలర్స్ శ్రీకాంత్, కల్పన పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ముస్తాబాద్, జనవరి 1 : మండలంలోని బదనకల్ గ్రామ రెడ్డి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం సంఘ పెద్దల సమక్షంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా కస్తూరి పద్మారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కస్తూరి కార్తీక్ రెడ్డి, క్యాషియర్‌గా కస్తూరి మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికవడంపై సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి నెలా ఆసరా పెన్షన్ల కోసం ఎదురుచూపులు

- సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్
- మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న వృద్ధులు
- రూ. 2 వేల పెన్షన్ అందించడంలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం

మాట్లాడుతున్న నాయకులు రమేశ్, రమణ, గణేశ్

కలెక్టరేట్, జనవరి 1: ప్రతి నెలా ఆసరా పింఛన్ల కోసం ఎదురుచూపులేనని.. ప్రభుత్వం ప్రతినెలా ఒకటో తేదీన ఆసరా పెన్షన్లు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లోని అమృత్లాల్ శుక్లా కార్మిక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, అన్నల్‌దాస్ గణేశ్ మాట్లాడుతూ.. డిసెంబర్ మొదటి వారంలో రావాల్సిన ఆసరా పెన్షన్లు జనవరి ఒకటో తారీకు నెల రోజులు దాటినా కూడా ప్రభుత్వం ఇప్పటికీ పంపిణీ చేయకపోవడంతో ఆసరా పింఛన్లపై ఆధార పడ్డటువంటి వృద్ధులు దివ్యాంగులు వితంతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెలా పింఛన్ డబ్బులు వస్తేనే మందులు కొని తెచ్చుకొని వృద్ధులు మందులు కొనుక్కోవడానికి డబ్బులు లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లను డబుల్ చేస్తా 2000 ఉన్న పింఛన్ 4000 అందిస్తామ ని ఎన్నికల్లో హామీ ఇచ్చి.. గెలిచిన త ర్వాత ఉన్న రెండు వేల పెన్షన్ కూడా నెల నెలా అందించకుండా జాప్యం చేస్తున్న ప్రభుత్వం 4000 ఎట్లా ఇస్తుందని నిలదీశారు. ఇది సరైన పద్ధతి కాదని, ఈ విధానాన్ని సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులకు ఒకటో తారీకు జీతాలు అందించినట్టే ఆసరా పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు.

మానేర్ ప్రధాన కాల్వలో చెత్త తొలగింపు

ప్రధాన కాల్వలో చెత్తను తొలగిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు

ముస్తాబాద్, జనవరి 1 : ఎగువ మానేరు ఆయకట్టుకు నీరందించే ప్రధాన కాల్వలో పేరుకు పోయిన చెత్త, తుంగ పూడిక మట్టిని ఎక్స్‌కవేటర్‌తో తొలగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మానేర్ నీరు 18వ నంబర్ తూం వరకే నీరు విడుదల చేస్తామనంటున్న నీటిపారుదల శాఖ అధికారులను ఆయకట్టు రైతుల అభ్యర్థన మేరకు.. ముందస్తు కాల్వను నీరు సక్రమంగా పారేందుకు శుభ్రం చేస్తున్నారు. మల్లన్నసాగర్ నీరు మానేర్‌లోకి విడుదల చేస్తేనే యాసంగి పంటలకు ఇబ్బందులు ఉండవని చివరి ఆయకట్టు రైతులు అధికారులను వేడుకుంటున్నారు. గత ప్రభుత్వం మల్లన్నసాగర్ నీరు కూడవెల్లి వాగుతో పాటు మండలంలోని మోహినికుంట, మద్దికుంట నుంచి ముస్తాబాద్ చీకోడు చెరువుల్లోకి నీరు విడదల చేయడంతో సమృద్ధిగా పంటలు పండాయని రైతులు తెలిపారు. ఈసారి కూడా మల్లన్నసాగర్ నీరు కూడవెల్లి వాగులోకి విడదల చేస్తే సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని చెరువులు చెక్‌డ్యాంలు నిండి మానేర్ ప్రాజెక్ట్‌లోకి నీరు వస్తుందని, మాల్లన్న సాగర్ కాల్వ ద్వారా నీరు విడుదల చేసి, ముస్తాబాద్ మండలంలోని చెరువుల్లోకి నీరు నింపాలని కోరుతున్నారు. మల్లన్న సాగర్ నీరు విదల చేయకుంటే రైతులు వేసిన పంటలకు ఇబ్బందు ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అధికారులు ఆయకట్టు రైతుల పరిస్థితిని గ్రహించి నీరు వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

కలెక్టరేట్ ఎదుట ముగ్గులతో నిరసనను తెలుపుతున్న ఉద్యోగులు

కలెక్టరేట్ ఎదుట ముగ్గులతో నిరసన

23వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షలు

కలెక్టరేట్, జనవరి 1: సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన దీక్ష బుధవారం 23వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ రోడ్డు వద్ద సమగ్ర శిక్షా మహిళా ఉద్యోగులు ముగ్గులు వేసి, తమ నిరసనను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలు కుటుంబం, మా పాఠశాల విద్యార్థులతో చేసుకోవాల్సిన మేము ప్రభుత్వం స్పందించకపోవడంతో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలియజేయాల్సి రావడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి

తెలంగాణ చౌక్, జనవరి 1 : నిబద్ధతో పని చేస్తూ పాఠశాల అభివృద్ధిలో అందరూకృషి చేయాలని హెచ్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యాసంవత్సరంలో ఒక రోజుకూడా పాఠశాలకు లీవ్‌పెట్టాకుండా పనిచేయడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థుల ప్రవేశాలు పెంచడంలో, దాతల సహకారంతో విద్యా సామగ్రిని అందించడంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయులున్నారు.

'కందేపి'కి బ్రిటీష్ వరల్డ్ రికార్డు

అవార్డులతో డాక్టర్ రాణీప్రసాద్

సిరిసిల్ల టౌన్, జనవరి 1: దవాఖాన వ్యర్థాలతో కళాత్మక రూపాయిలు తయారు చేయడంతో పాటు బాలసాహిత్యంలో విశేష సేవలు అందిస్తున్నందుకు గానూ బ్రిటన్ దేశానికి చెందిన 'ఐ స్టార్ లండన్ లిమిటెడ్' అనే సంస్థ సిరిసిల్లకు చెందిన డాక్టర్ కందేపి రాణీ ప్రసాద్‌కు 'ది బ్రిటిష్ వరల్డ్ రికార్డ్స్' అవార్డును కేటాయించారు. ఈ మేరకు రాణీప్రసాద్ మాట్లాడుతూ బాలసాహితీ రంగంలో అనేక అవార్డులు అందుకున్నానని, ది బ్రిటిష్ వరల్డ్ రికార్డు అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్లకు చెందిన సాహితీవేత్తలు ఆమెను అభినందించారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పర్శరాం

సిరిసిల్ల టౌన్, జనవరి 1: విద్యా, రాజకీయ, ఉపాధి రంగాల్లో బీసీలకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాం అన్నారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాబా దామాషా ప్రకారం.. బీసీలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం వివిధ విభాగాల్లో నూతన నియామకాలు చేసినట్లు తెలిపారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా నాగారం కొమురవ్వ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జక్కని త్రివేణి, జిల్లా కార్యదర్శిగా మచ్చ అనసూర్య, బండారి రేవతి, సిరిసిల్ల పట్టణశాఖ నూతన అధ్యక్షుడిగా కోడం రవి, ప్రధాన కార్యదర్శిగా సందవేణి శ్రీనివాస్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వేములవాడ ఆర్టీసీ డిపోలో మాట్లాడుతున్న ఎంవీఐ వంశీధర్

వేములవాడ రూరల్, జనవరి 1 : రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల ఎంవీఐ వంశీధర్ సూచించారు. బుధవారం వేములవాడ ఆర్టీసీ డిపోలో జరిగిన రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో ఎంవీఐ వంశీధర్, డిపో మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ వంశీధర్ మాట్లాడుతూ నేల రోజుల పాటు నిర్వహించే రోడ్డు భద్రత వారోత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి, అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా రోడ్డుపై నడిచే పాదాచారుల నుంచి వాహనాల వరకు.. రోడ్డు భద్రతకు సంబంధించేందన్నారు. రోడ్డు భద్రత సందర్భంగా డ్రైవర్లు తీసుకోవాల్సిన కొన్ని ముఖ్య అంశాలను ఆయన వివరించారు. సెల్‌ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయరాదని, డ్రైవింగ్ చేసే సమయంలో తమ ఏకాగ్రతను ప్రయాణం పైనే ఉంచాలన్నారు. ఏమైన కుటుంబసమస్యలున్నా బస్సు ఎక్కగానే వాటిని మరిచిపోవాలని సూచించారు. నేల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి, రోడ్డు భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

CHANGE OF NAME

★Mule VijayaLaxmi, W/o Mule Muninder H.No. 4-131/1, V/o Satrajupalle, Vemulawada mandal, Rajanna Sircilla Dist., have changed my Name as "Mule Laxminarsamma"
NTK-0000

CHANGE OF NAME

I, 23102820X, SEP RANGU PRASHANTH, H.No. 2-40, V/o. Laxmipur, Thangallapalli mandal, Rajanna Sircilla Dist, Telangana, Pin. 505301, have changed my wife's Name RANGU MOUNIKA to NALLAGONDA MOUNIKA For Records and Documents and for all purposes vide an affidavit sworn before Notary, Rajanna Sircilla, Telangana. SL.No. 4052/45 Dated. 28/12/24 For Public.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఇద్దరిపై కేసు

ఎల్లారెడ్డిపేట, జనవరి 1: మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తిపై దాడి చేసినందుకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన శివరాత్రి నరేశ్ అతడి తండ్రి రాజు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజే పెట్టి డ్యాన్స్ చేస్తూ శివరాత్రి పర్శరాములును కుర్చీతో దాడి చేయగా, గాయాల పాలయ్యాడు. ఈ మేరకు పరుషరాములు ఠాణాలో ఫిర్యాదు చేయగా, ఇద్దరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

రెడ్డి సంఘ అధ్యక్షుడిగా సందీప్‌రెడ్డి

గంభీరావుపేట, జనవరి 1: మండలంలోని మల్లారెడ్డిపేట రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బిచ్చాల సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సుల్తాన్ ఎల్లారెడ్డి, కోశాధికారిగా బిచ్చాల సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల మహిపాల్‌రెడ్డి, తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. తప్పిన ప్రమాదం

వేములవాడ రూరల్, జనవరి 1: వేములవాడ పట్టణ శివారులోని అయ్యప్ప ఆలయ సమీపంలో సిరిసిల్ల–వేములవాడ ప్రధాన రహదారిలో బుధవారం కారును ఆర్టీ సీ బస్సు ఢీ కొనడంతో తృటి లో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన సాంబ య్య కుటుంబసభ్యులతో కలిసి వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్తుండగా, కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి వేగంగా కారును ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్వల్ప గామాలగాయాలతో బయటపడ్డాడు. వేగంగా బస్సు రావడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వెల్లడించారు.

శాలివాహన సంఘం అధ్యక్షుడిగా శేఖర్

వేములవాడ రూరల్, జనవరి 1: మండలంలోని అనుపురం గ్రామంలో శాలివాహన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం శాలివాహన సంఘం సభ్యుల సమావేశంలో అధ్యక్షుడిగా విలాసాగర శేఖర్, ఉపాధ్యక్షుడిగా నాంపెల్లి రాజయ్య, క్యాషియర్‌గా నాంపల్లి రాజయ్య, సలహాదారులుగా నాంపల్లి గంగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రిషిత్‌రెడ్డి(ఫైల్)

ఇల్లంతకుంట, జనవరి 1: మండలంలోని దాచారం గ్రామానికి చెందిన ఈదులకంటి రిషిత్‌రెడ్డి(20) యువకుడు హైదరాబాద్‌లో కారు ఢీకొన్న ఘటనలో మృతి చెందడంతో దాచా రం గ్రామంలో నూతన సంవర్సరం వేళ విషాదం నెలకొంది. మృతుడు రిషిత్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లో ని సెయింట్‌మేరీస్ కాలేజీలో బీటెక్ (సీఎస్ఈ) రెండో సంవత్సరం చదువుతున్నాడు. నూతన సంవత్సర వేడుకల కోసం మృతుడు రిషిత్ రెడ్డి తన స్నేహితులతో కలిసి బైక్‌పై బయటకు వెళ్లగా స్నేహితులు ద్విచక్రవాహనంలో అబ్దుల్లాపూర్‌మెట్ పెద్దఅంబర్‌పేట వద్ద పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించడానికి వెళ్లగా రిషిత్ రెడ్డి రోడ్డు పక్కన నిలబడి ఉండగా, ఈ క్రమంలో కారు వెనుక నుంచి ఢీకొట్టంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లిదండ్రులు మహేందర్‌రెడ్డి, చైతన్య, సోదరుడు అక్షిత్‌రెడ్డిన్నారు.

కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డిపేట, జనవరి 1 : గొల్లపల్లిలో పిట్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్ల పర్శరాములు, ఉపాధ్యక్షుడిగి ఎల్లయ్య, కోషాధికారిగా రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే అదే గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోగూరి చిన్న శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మర్రి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల చందు, కోషాధికారిగా మర్రి శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

మాట్లాడుతూన్న భవననిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీన్‌కుమార్

55 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికీ పింఛన్ ఇవ్వాలి

రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీన్‌కుమార్

వేములవాడ, జనవరి 1 : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 55 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేములవాడలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ నూతన లేబర్ కార్డులు, పాత లేబర్ కార్డుల పునరుద్ధరణ, వివాహాలు, సహజ కానుపులకు ఇచ్చే నగదును కూడా ఇవ్వాలన్నారు. భవన నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సెస్ నిధులు కార్మికులకు వెచ్చించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షుడు గాజుల పోశెట్టి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జవేణు, దేవరాజ్, పారవెల్లి అంజయ్య, కొమురయ్య, ఎల్లస్వామి, కుమ్మరి లక్ష్మణ్, దుర్గయ్య, స్వామి, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

భయపెడుతున్న డెంగీ

- మూడు రోజుల క్రితం ఒకరు మృతి
- పట్టించుకోని వైద్యాధికారులు

కోనరావుపేట, జనవరి 1: మండల కేంద్రంలో డెంగీ భారిన పడి ఒకరు మృతి చెందగా, మరి కొందరు విషజ్వరాల భారిన పడి దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. దీంతో జ్వరాన పడిన వారందరూ ప్రైవేటు దవాఖానలకు వెళ్లి చికిత్స పొందుతున్నా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వెనుకాల ఉన్న కాలనీలో విషజ్వరాలతో బాధలు పడుతున్నారు. కాగా, అదే కాలనీకి చెందిన లోకుర్తి చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. లచ్చయ మనువడు భవదీప్ (8) ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. అదే విధంగా కొడుకు రిషివర్ధన్ చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చాడు. అలాగే బోయిని రాజు విషజ్వరం రావడంతో కరీంనగర్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బోయిని కాశయ్య, కొడుకు వరుణ్ ఇటీవల చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. అపూర్వ బాలిక కూడా విషజ్వరం వచ్చి దవాఖానలో చేరింది. ఇలా కాలనీకి చెందిన పలువురికి జ్వరం రావడంతో కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నారు. జ్వరాల భారిన పడిన తమను ఇప్పటివరకు వైద్యాధికారులు కన్నెత్తి కూడా చూడలేదని బాధితులు వాపోతున్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి తమకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరతున్నారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

బోయినపల్లి, జనవరి 1: విలాసాగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అంజన్‌రావు తల్లి సావిత్రమ్మ (85) మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ